అసంపూర్తిగా పాఠశాల నిర్మాణ పనులు

పిల్లర్లదశలోనే మూత్రశాలల నిర్మాణం

బిల్లులు రాక.. నిలిచిన పనులు

- అసంపూర్తిగా పెంబి పాఠశాల నిర్మాణం
- నిధులు మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వం
- చివరి దశలోని ఆగిపోయిన భవనం
- ఇప్పటి వరకు రూ.32 లక్షలు మాత్రమే విడుదల
- పాఠశాలల పున:ప్రారంభం నాటికి పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వేడుకోలు

పెంబి, ఏప్రిల్ 21 : పెంబి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణం.. బిల్లులు రాక నత్తనడకన సాగుతున్నది. కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా పనుల్లో అలసత్వం విద్యార్థులకు శాపంగా మారింది. ఇక్కడి పాఠశాలలో 156 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకున్నది. నూతనంగా నిర్మించాలని స్థానిక నాయకులు అప్పటి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వీడీసీ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మాణానికి స్థలం సేకరరించి, ప్రభుత్వానికి అందించారు. వెంటనే స్పందించిన కేసీఆర్ సర్కారు.. నాబార్డ్ ద్వారా రూ.కోటి మంజూరుచేసింది. అట్టహాసంగా పనులు చేపట్టినప్పటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం పనులు చివరిదశలో ఉన్నాయి. అరకర నిధులే రావడంతో ప్రస్తుతం నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అలాగే 'మన ఊరు-మన బడి'లో భాగంగా పాఠశాల ప్రహరీకి నిధులు మంజూరైనప్పటికీ పనులను ప్రారంభించలేదు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి, పాఠశాలల పున:ప్రారంభం నాటికి నూతన పాఠశాల పనులను పూర్తి చేసి ప్రారంభించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు కోతున్నారు. ఈ విషయమై విద్యాశాఖ ఏఈ మహేశ్‌ను సంప్రదించగా, చేపట్టిన పనులకు ఇప్పటివరకు రూ.32 లక్షలు మాత్రమే విడుదలైనట్లు తెలిపారు. పనులు పూర్తి చేస్తున్నప్పటికీ నిధులు విడుదలలో జాప్యం కావడంతోనే గుత్తేదారు చివరి పనులు చేపట్టడం లేదని పేర్కొన్నారు.

మట్టి రోడ్డే దిక్కు..

రెండు గ్రామాలకు ఉన్న ఫార్మేషన్ మట్టి రోడ్డు

- మౌలిక వసతులు కరువు
- పట్టించుకోని పాలకులు
- ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

నేరేడుపల్లెగూడలో అంతర్గత రోడ్డు దుస్థితి

బోథ్, ఏప్రిల్ 21 : బోథ్ మండలం చింతగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లెగూడ, నేరేడుపల్లె గ్రామాల గిరిజనులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. నేరేడుపల్లెగూడలో 13 కుటుంబాలకు గాను 72 మంది జనాభా ఉన్నారు. నేరేడుపల్లెలో 52 కుటుంబాలకు గాను 192 మంది జనాభా నివసిస్తున్నారు. వీరు చింతగూడ రోడ్డు నుంచి అటవీ ప్రాంతం గుండా సుమారు కిలోమీటరున్నర దూరం పాటు ఫార్మేషన్ మట్టి రోడ్డు గుండా ప్రయాణిస్తే పల్లెకు చేరుకుంటారు. మట్టి రోడ్డు కావడంతో వానకాలంలో వీరు పడరాని పాట్లు పడుతున్నారు. నేరేడుపల్లెగూడ నుంచి సుమారు 600 మీటర్ల దూరంతో పాటు, ఎడ్ల పానాది (ఎడ్ల బండ్ల బాట) రోడ్డులో వెళ్లితే నేరేడుపల్లె వాసులు తమ ఊరికి చేరుకుంటారు. వీరు సైతం రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. రెండు గ్రామాల్లో అంతర్గరోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు లేకపోవడంతో పారిశుధ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ గ్రామాలకు బాబరె నుంచి లేదా నిగిని రోడ్డు నుంచి కనీసం రోడ్డు నిర్మించి రహదారి కష్టాలు దూరం చేయాలని పాలకులను కోరుతున్నారు.

రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం..

మా పల్లెకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. వానకాలంలో నడవ లేక పోతున్నాం. ఆటోలు కూడా రాలేకపోవడంతో వృద్ధులు, పిల్లలు పల్లె దాటి బయటకు వెళ్లలేక పోతున్నాం. అడవి మధ్యలో ఉన్న మా పల్లెలను ఎవరూ పట్టించుకోవడం లేదు. కనీసం రోడ్డు వేయాలని వేడుకుంటున్నాం.

- ఆత్రం భీంరావ్, నేరేడుపల్లెగూడ

డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి..

పల్లెలో అవసరమైన చోట డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి. అనుబంధ గ్రామం కావడంతో మా పల్లెలో పనులు చేస్త లేరు. చేతిపంపు వద్ద మురుగు నీరు నిలిచి ఉంటున్నది. లోపలికి ఇంకుతున్నది. ప్రధాన సమస్య రోడ్డు లేకపోవడమే. చింతగూడ రోడ్డు నుంచి ఊరి వరకు రోడ్డు వేయాలి.

- ఆత్మం కేశవ్‌రావ్, గ్రామస్తుడు, నేరేడుపల్లె

చేతి పంపు వద్ద నిలిచిన మురుగు నీరు

పెరుగుతున్న ఎండ తీవ్రత

- ఇబ్బందులుపడుతున్న ప్రజలు
- నిర్మానుష్యంగా రహదారులు
- వెలిసిన శీతలపానీయాల దుకాణాలు

భైంసా పట్టణంలో జ్యూస్ సెంటర్

భైంసా, ఏప్రిల్ 21 : ఎండ ప్రచండం చేస్తున్నది. రోజు రోజుకూ తీవ్రత మరింత పెరుగుతున్నది. దీంతో ప్రజలు మధ్యాహ్నం వేళ బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితేంటని ఆందోళన చెందుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు నానాపాట్లు పడుతున్నారు. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలతో ఉపశమనం పొందుతున్నారు. పట్టణంలో శీతలపానీయాల దుకాణాలు వెలిశాయి. ప్రజలు వాటిని ఆశ్రయిస్తున్నారు. మధ్యాహ్నం ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా అవసరాల కోసం వచ్చేవారు ఎండను చూసి రావడం లేదు. అవసరాల రీత్యా ఉదయం, సాయంత్రం సమయాల్లోనే పనులు చేసేసుకుంటున్నారు. పట్టణంలో పలు సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నారు.



ఉట్నూర్ : కొబ్బరికాయ కొడుతున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

ఉట్నూర్, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ప్రచారం నిర్వహించేందుకు ఆదివారం ఉట్నూర్‌లోని అం బేద్కర్ చౌక్‌లో ఎన్నికల ప్రచార రథాన్ని ఎం పీపీ పంద్ర జైవంత్‌రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, నాయకులు సలీం, పుష్పారాణి, దూట మహేందర్, సోనేరావ్, రాజు, హైమద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామాల వారీగా జొన్నల కొనుగోళ్లు

బోథ్, ఏప్రిల్ 21 : బోథ్ మార్కెట్ పరిధిలో సహకార సంఘం ఆధ్వరంలో సోమవారం నుంచి జూన్ 6వ తేదీ వరకు గ్రామాల వారీగా జొన్నల కొనుగోలు చేస్తున్నట్లు సీఈవో, కేంద్రం ఇన్‌చార్జి గోలి స్వామి తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు బోథ్(బీ), 25 నుంచి 26 వరకు బోథ్ (కే), 27న మేడి, నాగపూర్, 29, 30వ తేదీల్లో కన్గుట్ట, మే 2,3వ తేదీల్లో ధన్నూర్(బీ), మే 4న ధన్నూర్(కే), 6న బీర్లగొంది, భైరపూర్, 7,8వ తేదీల్లో కుచులాపూర్, 9,10వ తేదీల్లో పిప్పల్‌దరి, కేస్లాపూర్, 11 నుంచి 14 వరకు పొచ్చెర, 15న వెంకటపూర్, కిష్టపూర్, 16న సాకేర, 17న కౌట(కే), 18 నుంచి 20 వరకు కౌట(బీ), 21న డేర, డెమ్మి, 22న సాంగి, పార్డి(కే), 23 నుంచి 25 వరకు సోనాల, 27న టీవీటీ, 28న చింతల్‌బోరి, 29న పార్డి(బీ), 30న ఘన్‌పూర్, 31న మల్లపల్లి, జూన్ 1 బాబేర, 3న కంటేగామ్, నిగిని, గొల్లపూర్, వజ్జర్, 4న నక్కలవాడ, 5న కరత్వాడ, 6న పట్నాపూర్, సుర్దాపూర్, అందుర్, నారాయణపూర్ గ్రామాలకు చెందిన రైతుల జొన్నలు కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రకటించిన తేదీల ప్రకారం సంబంధిత రైతులు జొన్నలు అమ్మకానికి తీసుకురావాలని సూచించారు.

ప్రశాంతంగా సీవోఈ ప్రవేశ పరీక్ష

బోథ్, ఏప్రిల్ 21 : బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్స్‌లేషన్ స్కూల్)లో బ్యాక్ లాగ్ సీట్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 5 నుంచి 8వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లతో పాటు 9వ తరగతిలో రెగ్యులర్ సీట్ల కోసం 301 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 278 మంది పరీక్షకు హాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణలత తెలిపారు. 23 మంది గైర్హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు.

వీర హనుమాన్ విజయయాత్ర

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 21 : నిర్మల్ పట్టణంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం వీరహనుమాన్ విజయ యాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక దేవరకోట ఆలయం నుంచి భజరంగ్ దళ్ నిర్వాహకులు వీర హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. హనుమాన్ భక్తులు, దీక్షాపరులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చింతకుంటవాడ వద్ద ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తును చేపట్టారు. కాగా డీఎస్పీ గంగారెడ్డి పర్యవేక్షించారు. ఆయన వెంట పట్టణ సీఐ అనిల్, సోన్ సీఐ నవీన్ కుమార్, ఆయా మండలాల ఎస్ఐలు ఉన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

లక్ష్మణచాంద(మామడ), ఏప్రిల్ 21 : మామడ మండలం పొన్కల్‌లో శ్రీ గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అర్చకులు రామచంద్రాచారి, విజయసారథి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌రావు, మాజీ సర్పంచ్ భూమేశ్వర్, ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గిరి, అడెల్లు, కిషన్, గంగారెడ్డి, లింగన్న, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గుడిహత్నూర్, ఏప్రిల్ 21 : మాన్కాపూర్ గ్రామానికి చెందిన సిడాం భీంరావ్ కూతురు సురేఖకు పెండ్లి నిశ్చయమైంది. అయితే తల్లి చనిపోయింది. తండ్రి ఆనారోగ్యంతో మంచం పట్టాడు. ఈ విషయం తెలుసుకున్న జైదేవి మెడికల్ యజమాని గిత్తె మదన్ రూ.5100 అందజేశారు. డాక్టర్ సంజీవ్, ముండె గణేశ్ పాల్గొన్నారు.

కమిటీ అధ్యక్షుడిగా పవన్‌నాయక్

ఎదులాపురం, ఏప్రిల్ 21 : శ్రీ రామ సహిత సత్యనారాయణ, ఆంజనేయస్వామి ఆలయ కమిటీని ఆదివారం న్యూహౌసింగ్‌బోర్డ్ వాసులు, అనుబంధ కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూడోసారి జాదవ్ పవన్ నాయక్, ఉపాధ్యక్షుడిగా విజయరావు, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కర్ల రాములు, కార్యదర్శిగా రాథోడ్ ప్రకాశ్, మనోజ్‌రెడ్డి, గిరిధర్ రెడ్డి, కోశాధికారిగా భగవంత్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 21: ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రబుద్ధనగర్ సామ్రాట్ అశోక్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు దళిత బహుజనులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమణ, మండల నాయకులు భరత్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

12 మందికి గాయాలు

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 21 : తలమడుగు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి గాయాలు కాగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి చంద్రపూర్ మహంకాళి ఆలయానికి 16 మంది ప్రయాణికులతో వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో సుంకిడి గ్రామంలోని పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా ఆదిలాబాద్ సార్థాని వైపు నుంచి వెళ్తున్న బొలెరో మాక్స్ పికప్‌ను ఢీ కొట్టగా బొలెరో వాహనం బోల్తా పడింది. టాటా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న 16 మందిలో నలుగురికి తీవ్ర గాయాలు, 8 మందికి స్వల్ప గాయాలు, నలుగురికి ఎటువంటి గాయాలు కాలేదని, ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు క్షతగాత్రులను 108లో రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధనశ్రీ తెలిపారు.

ప్రశాంతంగా బీఎల్‌వీ పరీక్ష

పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

సారంగాపూర్, ఏప్రిల్ 21 : మండలంలోని జామ్ బాలికల గురుకులంలో ఆదివారం జరిగిన బీఎల్‌వీ గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షాకేంద్రంలో 240 మంది విద్యార్థులకు గాను 216 మంది హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలిపారు. ఈ పరీక్షకు డీవోగా సుమలత వ్యవహించారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

బీజేపీని ఓడించేందుకు ఏకం కావాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 21 : మోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నదని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు విపక్ష కూటమి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు అడివయ్య అన్నారు. పట్టణంలోని గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు గౌతం, సురేశ్, నూతన్ కుమార్, తిరుపతి, లక్ష్మణ్, పోశెట్టి పాల్గొన్నారు.

ధనోరా(బీ)లో లేచిపోయిన ఇండ్లపై రేకులు

నేలకొరిగిన వేపచెట్టు

ఈదురు గాలుల వర్షం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 21 : ఇంద్రవెల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ధనోరా(బీ)గ్రామంలో పలువురి ఇండ్ల పైకప్పులు, రేకులు లేచిపోయాయి. గ్రామంలో ఉన్న వేపచెట్లతో పాటు విద్యుత్ స్తంభాలు, తీగలు తేగిపోయి నెలకొరిగాయి. గోవింద్ ఇంటిపై విద్యుత్ స్తంభం విరిగిపడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పలు గ్రామాల్లో చేతికివచ్చిన పంటలు మొక్కజొన్న, జొన్న తడిసిపోవడంతో నష్టం జరిగిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలాధికారులు పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరంగా పరిహారం అందేవిధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

బస్సులో కిక్కరిసిన జనం

కిక్కిరిసిన జనం..

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 21 : కాంగ్రెస్ తెచ్చిన మహాలక్ష్మి పథకం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది. ఉచిత ప్రయాణమని బస్సులు ఎక్కిన మహిళలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఖానాపూర్-నిర్మల్‌కు వెళ్లే బస్సులు ఆదివారం జనంతో కిక్కిరిసిపోయాయి. జనం అధికంగా ఉండడంతో ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. తమ గమ్యం చేరే వరకు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉందని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

చిన్నపిల్లల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

- భైంసా ఏరియా దవాఖాన పిల్లల వైద్య నిపుణుడు నరేశ్

పరీక్షలు చేస్తున్న వైద్యుడు నరేశ్

కుభీర్, ఏప్రిల్ 21 : కాలానుగుణంగా వస్తున్న మార్పుల వల్ల చిన్న పిల్లలు అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిపెట్టాలని భైంసా ఏరియా దవాఖాన పిల్లల వైద్య నిపుణుడు బందెల నరేశ్ సూచించారు. కుభీర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన చిన్న పిల్లల మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొని 'చిన్న పిల్లల్లో వచ్చే వ్యాధులు-వాటి నివారణ'పై అవగాహన కల్పించారు. సరియైన పోషకాహారాలు లేకపోవడం వల్ల చిన్న పిల్లలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. పిల్లల్లో జలుబు నుంచి అలర్జీ, ఫ్లూ, ఆస్తమా, దగ్గు రావడానికి కారణాలవుతున్నాయని తెలిపారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరంలో సీనియర్ డాక్టర్ పీ శివరాం, వైద్యులు పీసంతోష్, ప్రణయ్, వసుంధర, పోశెట్టి, నాయకులు లక్ష్మణ్, బందెల శంకర్, వడ్నం నాగేశ్వర్, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు తుడుందెబ్బ సమావేశం

ఇచ్చోడ, ఏప్రిల్ 21: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు తుడుందెబ్బ నాయకులు పుర్క బాపురావ్, కొడప నగేశ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇచ్చోడలోని ఆదివాసీ నగర్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. తుడుందెబ్బ అనుబంధ సంఘాలు, రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల సభ్యులందరూ సమయానికి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు

చేతి పంపు పరిశీలిస్తున్న ఐటీడీఏ జీసీడీవో ఛాయ

తాంసి, ఏప్రిల్ 21: గిరిజన గ్రామాల్లో భగీరథ నీరు అందేలా తగు చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. ఆదివారం సఖినాపూర్, నదింపల్లి, కాదేపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ జీసీడీవో మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిశీలించినట్లు తెలిపారు. గిరి పుత్రులకు ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ, మండల పరిషత్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీవో ఆదేశాలతో గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని పేర్కొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 21 : రాజురా, సింగాపూర్ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ ఆలయంలో దొంగలు చోరికి పాల్పడ్డారు. హుండీలను పగలగొట్టి, సుమారు రూ.30 వేల వరకు దొంగలించారని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నూతన కార్యవర్గం

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 21 : మస్కాపూర్ గ్రామానికి చెందిన ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా పుప్పాల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చిల్కూరి రాములు, కోశాధికారిగా బల్గం రాజేందర్, ఉపాధ్యక్షుడిగా చిలివేరి వెంకట్రాములు, కార్యవర్గ సభ్యులుగా మారుతి, చిల్కూరి హరిక, బల్గం రజిత, అంబటి ప్రభాకర్, శివకృష్ణ, నర్సింహస్వామి, శ్రీకాంత్, గంగన్న, విజయ్ ప్రకాశ్, భూమన్న మునీందర్ ఉన్నారు.